International Journal of Academic Research
ISSN: 2348-7666 Vol.2, Issue-1(4), January-March, 2015

# జాషువా – మహిళా దృక్పథము

డా॥ ఎం.విజయశ్రీ
HOD in Telugu, JKC College, Guntur - 6
vijayasreematta1@gmail.com

జాషువా రచనలన్నీ వాస్తవికతతో కూడుకొన్నవి. పుట్టి పెరిగిన పరిధిని అనుభవాలను జాషువా మరచిపోలేదు. సాహిత్యంలో, కవిత్వంలో సంస్కరణవాది అయిన గురజాడ మంచి అన్నది మాల అయితే అంటూ దళిత సమానత్వానికి విత్తులు వేసిన దళిత స్త్రీని తన కవితా వస్తువుగా గ్రహించి కావ్యం రచించిన ఘనత జాషువాదే. జాషువాపై తల్లి ప్రభావం, సమాజంలో స్త్రీ స్థితి వారిలో లోపించిన గుణాలు ఉండవలసిన అంశాలు అన్నీ కవిత్వంలో వ్యక్తమయ్యాయి. విశ్వనరుడును అంటూ విశ్వ మానవ ప్రేమను, సమభావాన్ని చాటాడు. తన రచనలలో స్వేచ్ఛ, సమానత్వ, సహృద్భావనలు గోచరించాయి. జాతి, కుల, మత, వైషమ్య రహిత జీవితాన్ని వాంఛించినాడు. జాషువా రచనలన్నీ స్త్రీ వహించిన పాత్ర అధికం, క్షమ, సహనం అధికంగా వున్న స్త్రీజాతికి జాషువా తన కావ్యాలలో ప్రాధాన్యమిచ్చి రచించాడు. తన (పిరదౌసి) గా, తల్లి (మాతృమూర్తి)గా, ప్రేమమూర్తి (ముంతాజ్) గా, గృహిణిగా, అనాధగా స్త్రీని కళ్ళెదుట నిల్పాడు. మృదుభావాలను అనుభవింపచేశాడు. భావ కవిత్వ ధోరణులు వెలువడుతున్న రోజులలోని వాడే అయినా భావ కవిత్వపు ప్రధాన భావమైన స్వేచ్ఛా ప్రణయం జాషువా రచనలో కనిపించదు. స్త్రీలో జాషువా చూచినది ఆప్యాయతే. వివాహిత అయిన స్త్రీ కంటే, వితంతువు అయిన స్త్రీ పరిస్థితి పరమఘోరంగా ఉండడం జాషువాను బాధించింది.

జాషువా సృష్టించిన స్త్రీ పాత్రలను ఆదర్శమూర్తులుగా చిత్రించాడు. స్త్రీ భిన్నదశలను వర్ణించినట్లే, స్త్రీ పట్ల సమాజ వైఖరిని ఖండించాడు. అభ్యుదయాన్ని కోరుతూ ప్రగతిని సాధించినట్లు చెప్పడం ద్వారా విభిన్న భావాలను వ్యక్తం చేశారుడ.

**1. తనయ** - పిరదౌశిలో కవి తనయను అద్భుతంగా చిత్రించాడు. ఈతని కుమార్తె అభిమాన ధన. తండ్రి మరణానంతరం సుల్తాన్ పంపిన ధనాన్ని వెనక్కి పంపిస్తుంది. ఆమె స్వాభిమానం, అహంకారం, ఆత్మగౌరవాలకు ప్రతీక అయిన పుత్రిక.

**2. తల్లి** - సాధారణ తల్లి సామాన్య పుత్రులు మధ్య పెనవేసుకున్న అనుబంధం తల్లి ప్రేమాస్వరూపం తలచుకొని తన రచనల్లో వ్యక్తం చేసి ఆనందించాడు.

**3. దయామయి** - దయార్ద్ర హృదయానికి, ప్రేమ తత్పరతకు చిహ్నంగా స్త్రీ రూపు దాల్చి కనిపిస్తుంది. జాషువా రచనల్లో స్త్రీలలో కొందరు గయ్యాళున్నా చాలామంది దయాసంపన్నులే ఉంటారు. తాము నమ్మిన, తమతో ముడిపడి వున్న ఈ దయాగుణానికి ఎన్ని కష్టాలకయినా కట్టుబడి ఉంటారు. ఇది వారి జీవన సరళిలోని భాగంగా కనిపిస్తుంది.

**4. ప్రేమమూర్తి** - ముంతాజ్ మహల్‌ని ప్రేమూర్తిగారు పరోక్షంగా చాటాడు.

**అనాధ** - ఒక లఘుకావ్యం. ఊహ కావ్యం. అనాధ స్త్రీ సమాజంలో పడే కష్టాలను చక్కగా చిత్రించాడు. ఓ మాలెత దుస్థితి అనాధ కావ్యం. తినటానికి ఉండటానికి లేక భర్త మరణించిన బహు సంతానవతి జాలికధ అనాధ. ఆమె దాన్యానికి అంటరానితనం తోడైంది. ఆ జీవితం వృధాభరితమైంది. గంజసైతం దొరకని ఆమె ఆకలి, నిలువనీడలేక ఆమె దైన్యస్థితిని కవి ఎంతో కరుణ రస స్ఫోరకంగా వ్యక్తం చేశాడు. అనాధపై వేరొకరి బాధ్యత ఉంటే పరిస్థితి యెంత కష్టమో తెలియజేశాడు.

అనాధలో అంటరాని కులానికి చెందిన బిడ్డల తల్లి పడిన వేదనలు వర్ణించాడు. తనకోసం కాక, తన బిడ్డలకోసం ఎదురుదెబ్బలు తింటూ శారీరకంగా, మానసికంగా గాయపడుతూ పడే తపన కన్నీళ్ళ పర్యంతం చేస్తుంది.

జాషువ అనాధకు పేరు పెట్టలేదు. కానీ సాహితీ లోకంలో గొప్పకీర్తిని కట్టబెట్టాడు. ఒక అనాధ పేదరాలికి ఆరుగురు పిల్లలు చంకలో ఒక చంటి బిడ్డ, ఒడలి మీది బట్టయును సత్తుగాజులా జోగురాలియాస్తి.

బిడ్డల ఆకలి తీర్చలేక అలమటిస్తూ ఒక అమావాస్య నాటిరాత్రి ఒక ఇంటి పంచలో కూర్చున్నది. "తెల్లవారిన బోయి గడించి తెచ్చెదను బోనము వోపిక పట్టుడయ్యా అమ్మాంయికి గూడా బాలుకరువైనవి యన్నము లేమినాకున్" అంటూ బిడ్డలను జోకొట్టుతున్నది. తెల్లవారగానే ఆ ఇంట్లోకి తన్వీరత్నము కల్పాలి చల్లడానికి వచ్చి అనాధను చూసింది. ఆ కుర్రది పదహారేండ్ల నిండు జవ్వని. పిడికిటిలో ఒదిగిపోవు నడుము, బెదర జింక కన్నులుతో మిక్కిలి అందెగత్తె, అనాధను చూడగానే ఓ..సీ యెవ్వతె నీవు? నీ మగని సొమ్ముమ్నట్లు పాపిష్టి-

సంసారపు బెట్టినావు మొగసాలన్ లేచి పొమ్మంచు.... ఆమె పాత్రను కాలితో తన్నినని అప్పుడు ఆ అనాధ కొంచెం గూడ బాధపడక వారి గుమ్మం వదిలి తూలుతూ వీధిలో ఒక చెట్టు నీడకు చేరింది. ఆమె సంతానము కూడా ఆమెను వెంబడించారు. అప్పడొక బుద్ధిమంతురాలు ఆ దరిద్రమూర్తులను చూచి కరుణించి ఆదరించినది. ఓసి! పేదరాల! యూరు నేడొకగొప్ప పెండ్లి గలదు... నీకు నీ బడ్డలకు అక్కడ కడుపు నిండా బువ్వ దొరుకుతుంది. వెళ్ళుమని చెప్పింది. అన్నమెప్పుడు తిన్నారోనని విచారించి తాను ఒక ముద్ద పెట్టినది. అప్పుడామె ఆకలి తీరి ఈవిధంగా కృతజ్ఞత తెలిపింది.

లోకంబు నందునెల్లలు

రాకాసలవంటి కఠినురాండ్రుండెదరా! అన్నది.

'గాయము మాన్పెభవమ్ముదూక్తి' అన్నది యెవరింట బుట్టితివి! లేమలలో ననుద్ధరింపగన్ అంటూ కన్నుల నీరు పెట్టుకున్నది.

బిడ్డలకు ఒక ముద్ద పెట్టుటకు తాపత్రయ పడుతున్న ఆమె దెబ్బతిని పడిపోగా ఒక ధర్మాత్ముడు, ఆ బిడ్డలను అనాధశరణాలయంలో చేర్చటంతో వారి గురించి బెంగపడింది, పేదతనంలో కూడా బిడ్డలు తనతోనే ఉండాలనుకున్నది. దిక్కుదెసము లేని వారి స్థితి ఇంతే కదా అని భావించింది. తన దూరమైన బిడ్డలు పరాశ్రికంగా ఉన్నా చీదరింపులు ఛీత్కారాలు పొందిన తల్లి మనసు గ్రహించదు,

కలిసి జీవించాలనుకుంటుంది. పేదరాలిపై జాలిపాడిన ఒక సంసారి మీద అమ్మలక్కలు, అనాధ బిడ్డలను అనాధశ్రమంలో ఉండగా చూడటానికి వెళ్ళింది వారిని అక్కువజేర్చుకొని "అన్నము సరిపోవునే నా కన్నబిడ్డలార విసిగి కసిరికొనరుగా అని అరా తీస్తుంది' ఆమె ఆత్మగౌరవమునకు చేసే ప్రయత్నమూ స్పష్టమౌతుంది.

ఈ పేదరాలిపై జాలివడిన ఒన నంసారి మీద అమ్మలక్కలు నీవుగండొక వూలది వడిపోవనంటివైన పడియె.....గుడిము నెదవుము లేదా అని ఏవేవో చెప్పి అతని భార్యకు కోవం తెప్పించారు. ఆమె శివము పట్టినట్లు చిందుద్రొక్కుచునుండె, రావలదింటిలోనికనని అనాదరించిన భార్యతో తగను వడకగుల భేదపిశాతతృప్తికై స్నానవూచరించి లోనికి వచ్చాడు. అతడు వెలువరి శుద్ధిజీవులకు బెట్టున పోయెను? ముక్తినిచ్చునే అని మంచి మాటలో చెప్పబోయినా అవి బ్రాహ్మణ్యాన్ని మట్టి కలుపునని భావించి ఈ నీతులతో కిరిస్తానులతో కలుస్తావా? అని తిరస్కరించింది. మృత్యుదేవతకు బడుగువేద సంపన్నుడు ఒక్కడే కదా! అన్నట్లు ఆమె కోలుకున్నది. అనాధ శరణాలయమందలి బిడ్డలను చూసుకొని పంతులు గారికి అప్పగింతలు పెట్టింది.

వర్షం వచ్చింది. అనాధ బెదిరిపోతూనే ఒక ఇంటి పంచలో చంకలోని బిడ్డతో నిలుచున్నది. ఆ ఇంటి యజమాని పెంపుడు కుక్కను ఆదరిస్తూ ఈమెను కుక్క కంటె హీనంగా చీరించుకున్నాడు. ఎంత బ్రతిమాలినా కనికరపడలేదు. అతని పెండ్లాము కరుణారసార్ధ హృదయునాధునకు లేని సుగుణములు కలది. చదువుకున్నది కూడా! ఆమె వచ్చి ధర్మమునకు కులభేదము లేదని మగనికి నచ్చజెప్పి అన్నము పెట్టినది.

అనాధలో కొందరు కఠిన హృదయములు, కొందరు దయా హృదయులు, లోకంలో అందరూ ఉంటారని చెప్పడానికి రెండు గుణాలు గల కాంతలను కావ్యంలో కవి వర్ణించాడు.

ఈ అనాధ పాత్ర భిక్షుక పాత్ర పురుషుడైనా కావచ్చును. కానీ స్త్రీ పాత్ర అందునా పసిబిడ్డలతో ఆకలికి అల్లాడు ఈమాలెతె స్త్రీ పాత్ర అగుట వలన కరుణ రసం ద్విగుణీ కృతమైనది.